**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 17 శనివారం, ఏప్రిల్ 20, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


# కాంగ్రెస్ వైపు చూస్తే నీ సంగతేంటో చూస్తాం: రేవంత్

మహబూబ్‌నగర్: కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రేవంత్‌ను ముట్టుకుంటే షాక్ కొడుతుందని, తాను హైటెన్షన్ వైర్ లాంటివాడినని చెప్పారు. కేసీఆర్ కథలకు కాలం చెల్లిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కాపాడుకునే శక్తి తనకు ఉందన్నారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టుగడ్డ చైరస్తా నుంచి క్లాక్ టవర్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. క్లాక్ టవర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో రేవంత్ మాట్లాడుతూ.. పార్లమెంటులో నోరు లేకపోయినా, పాలమూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక సభ ఎన్నికల్లో కేసీఆర్‌నును పాలమూరు ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. అయినా కేసీఆర్ పాలమూరు జిల్లాకు ఏం చేయలేకపోయారని విమర్శించారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్న పాలమూరులో ప్రాజెక్టులు కట్టలేదని, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సహకరించలేదని దుయ్యబట్టారు. పరిశ్రమలు కూడా కట్టలేదని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో ఏరోజు పాలమూరు గురించి మాట్లాడలేదని విమర్శించారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. 'ప్రజలు కారును బొంద తీసి పాతిపెట్టారు. కారును తూకం పెట్టి అమ్మడే. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ వైపు చూస్తూ నీ సంగతేంటో చూస్తాం. మా ఎమ్మెల్యేలను ముట్టుకో చుద్దాం. ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటా. ఇది ఆడబిడ్డల ప్రభుత్వం. స్వయం సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. కేంద్రం నుంచి 30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తాం. గజ్వేల్ దొరలు-గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారు. 70 ఏళ్లలో పాలమూరుకి మంత్రి పదవి



ఇవ్వడానికి మీన మేషాలు లెక్క పెట్టారు. అలాంటిది 70 ఏళ్ల తర్వాత పాలమూరుకి సువర్ణ అవకాశమొచ్చింది. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత మాది. మీ బిడ్డగా అడుగుతున్న. ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించి ఇవ్వండి. డీకే అరుణ మోదీ చేతిలో ఉంది. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా తేలేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం మీద శాపనార్థాలు పెడుతున్నారు. వంద రోజులు కాకమునపే ప్రభుత్వాన్ని కులదోయాలని కుట్రలు చేస్తున్నారు. కేసీఆర్ కాలం చెల్లింది, కారు షెడ్డుకు పోయింది. నాడు పలుగు పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేటోళ్లు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడై దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ట పెంచాడు. పాలమూరు అభివృద్ధి కావాలంటే రెండు ఎంపీ సీట్లు గెలవాల్సిందే. వంశీ చంద్ రెడ్డిని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలి. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో గెలిపించాలి' అని రేవంత్ కోరారు



## బీఆర్ఎస్‌కు మరో షాక్.. పార్టీని వీడనున్న ఎమ్మెల్యే

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయినబీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల ముందు నేతలు ఒక్కొకరుగా పార్టీని వీడుతున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు ఇలా అందరూ బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెబుతున్నారు. తాజాగా మారో సిట్టింగ్ ఎమ్మెల్యే కారు దిగేందుకు రెడీ అయ్యారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సీఎంకు తెలియజేశారు. తన అనుచరులతో కలిసి, సీఎం సమక్షంలో ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. కాగా ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. వీరితోపాటు అనేకమంది ఎంపీలు, ముఖ్య నేతలు సైతం బీఆర్ఎస్‌ను వీడారు.



## 'కపటనీతికి మారుపేరు కాంగ్రెస్! అసలు రంగు బయటపడుతోంది'

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ కపటనీతికి మారుపేరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అన్ని వర్గాల ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కానీ తమ 120 రోజుల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులతో సహా అందరికీ ద్రోహం చేయడం ప్రారంభించిందని మండిపడ్డారు. 'ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ. 4,000 నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక.. అసలు అటువంటి హామీ ఏమివ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట మార్చారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వార్తాపత్రికల మొదటి పేజీలో తమ జాబ్ క్యాలెండర్ గురించి ప్రకటనలు ఇచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలను ఇచ్చి ఆ ఉద్యోగాలను నిస్సిగ్గుగా తమ ఖాతాలో వేసుకుంటోంది కాంగ్రెస్. అన్ని పోటీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ తాము ఇచ్చిన హామీపై నిస్సిగ్గుగా యూ టర్న్ తీసుకుంటూ.. కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజును రూ. 400 నుండి రూ. 2000లకు (2 పేపర్లకు) పెంచింది. బల్మూరి వెంకట్ వంటి కాంగ్రెస్ నాయకులను ఎన్నో కోర్టు కేసులు వేసి.. అనేక పోటీ పరీక్షలు రద్దవ్వడానికి కారణమయ్యారు. నిరుద్యోగుల ఉసురు పోసుకుని, ప్రతిఫలంగా వెంకట్ ఎమ్మెల్సీ పదవిని అందుకున్నాడు. కానీ.. ప్రభుత్వ ఉద్యోగ ఆశావహులను మాత్రం దిక్కుతోచని స్థితిలో వదిలేసింది కాంగ్రెస్. తమని నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది' అని 'ఎక్స్'వేదికగా మండిపడ్డారు.

# చంద్రబాబు తరఫున భువనేశ్వరి నామినేషన్

### అంతకుముందు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా ఆర్ఓ కార్యాలయానికి భువనేశ్వరి



టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరఫున కుప్పంలో ఆయన భార్య భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. కుప్పంలో రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కి నామినేషన్ పత్రాలను ఆమె అందజేశారు. అంతకుముందు ఆమె టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా ఆర్ఓ కార్యాలయానికి చేరుకున్నారు. కాగా, నామినేషన్ దాఖలుకు ముందు భువనేశ్వరి శుక్రవారం ఉదయం ఆలయం, మసీదు, చర్చిలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా స్థానిక ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో చంద్రబాబు నామినేషన్ పత్రాలను ఉంచి భువనేశ్వరి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం లక్ష్మీపురంలో ఉన్న మసీదు ఆవరణలో ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత బాబూనగర్ లో ఉన్న చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

## ప్యాకేజీ స్టార్‌కు పెళ్లిళ్లే కాదు.. నియోజకవర్గాలు కూడా నాలుగు అయ్యాయి: సీఎం జగన్

కాకినాడ: వైఎస్సార్‌సీపీకీ ఓటేస్తే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతా యన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే.. అవ్వతాతలకు రూ.3వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారని విమర్శించారు. ఫ్యాన్‌కు ఓటేస్తే ఇంటింటికి పౌర సేవలు అందుతాయని పేర్కొన్నారు. బాబుకు ఓటేస్తే.. పసుపుపతి నిద్రలేచి వదలా బొమ్మాళి అంటాడని సీఎం జగన్ మండిపడ్డారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 18వ రోజు తూర్పు గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. కాకినాడలో ఉప్పొంగి ప్రవహిస్తున్న నిండు గోదావరి కనిపిస్తోందన్నారు. ఎన్నికలకు కేవలం 25 రోజులే ఉన్నాయని.. జైత్రయాత్రకు సిద్ధమని ప్రజలంతా



సింహగర్జన చేస్తున్నారని తెలిపారు. మంచి చేసిన మీ బిడ్డకు తోడుగా ఉండేందుకు మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో పేదల వ్యతిరేక వర్గాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పెత్తందారుల అనుకూల వర్గానికి, పేదల అనుకూల వర్గానికి క్లాస్ వార్ జరుగుతోందన్నారు సీఎం జగన్. మీరేసే ఓటు.. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తని అన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. దోచుకోవడం, దాచుకోవడం బాబు మార్క్



## హిందూపురంలో నందమూరి బాలకృష్ణ నామినేషన్ దాఖలు

నందమూరి బాలకృష్ణ హిందూపురంలో నామినేషన్ దాఖలు చేశారు. తన భార్య వసుంధరతో కలిసి హిందూపురం ఆర్ఓ కార్యాల యంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నామినేషన్‌కు భారీ సంఖ్యలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు తరలిరావడం జరిగింది. కాగా, బాలయ్య ఇప్పటికే హిందూపురం నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విషయం తెలిసిందే. ఈసారి కూడా విజయం సాధించి

## నాణ్యతలేనిరంగులు వాడిన వారిపై కఠిన చేసే తీసుకోవాలి. దళితుల సంఘాలుఆవేదన వ్యక్తం చేశారు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 19 భారత రాజ్యాంగ నిర్మాతకు జయంతి రోజున అవమానం భారత రాజ్యాంగ నిర్మాత ,దళితుల ఆశాదీపం డా. బీ.ఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఏలూరు లోని అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వ ఖర్చులతో ప్రతి సంవత్సరం పెయింట్ చెయ్యటానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరుగుతుంది.ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలకు పెయింట్ వేయటానికి గుత్తదారులకు ఇవ్వగా వారు నాశిరకం పెయింట్ వేసి విగ్రహాలు అందవిహీనంగా కనిపించేలా చేసి అంబేద్కర్ గారిని అవమానించారని దళిత ప్రజా సమితి అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ ధ్వజమెత్తారు.నాలుగు రోజులకే విగ్రహాలకు వేసిన రంగు వెలిసి పోయి అందవీహీనంగా తయారయ్యేలా నాశిరకం పెయింట్ ఉపయోగించిన వారిపై చర్యలు తీసుకొని అదే కాంట్రాక్టర్ తో మేలురకమయిన పెయింట్ వేయించాలని కోరారు.లేదంటే ఏలూరు లోని ప్రతి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపడుతామని ఆయన తెలియచేశారు.



## జగనన్న ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలి ఆళ్ల నాని వెల్లడ

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 19 ఏలూరు, ఏప్రిల్ 19 ం ప్రజలను దోచుకొనే జన్మ భూమి కమిటీల చంద్రబాబు కావాలా? సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటింటికి సంక్షేమం అందించే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కావాలో తేల్చుకొని, పేదలకు సంక్షేమం ద్వారా అభివృద్ధి చేస్తున్న జగనన్న ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని మాజీ ఉప ముఖ్య మంత్రి, వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని పిలుపు నిచ్చారు. శుక్రవారం ఎమ్. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయంలో స్థానిక 1వ డివిజన్ కార్పొరేటర్ అరేపల్లి రాధిక సత్తిబాబు దంపతుల ఆధ్వర్యంలో 200 మంది తెలుగుదేశం పార్టీని వీడి ఆళ్ల నాని సమక్షంలో వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీ లో చేరిన పామర్తి సాయి, తాత నటరాజు, పామర్తి సుధీర్, తాత రంగబాబు, అరేపల్లి ప్రకాష్, కర్రి ప్రకాష్, వీరంకి సత్యనారాయణ, బాలు తదితరులకు ఆళ్ల నాని పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. మరొక కార్యక్రమం లో ఈమధ్యనే టీ.డి. పి. కార్యకర్తలు ప్రలోభ పెట్టి, బలవంతంగా నారా లోకేష్ తో టీ.డి.పి. ఖండువా కప్పిన కొత్తపల్లి గంగాధరరావు ఆళ్ల నాని ప్రజాదరణ చూసి తిరిగి వై. ఎస్. ఆర్. పార్టీలో చేరారు. అలాగే టీ. డి. పి కార్యకర్త శ్యాం రాష్ట్ర బి. సి. సెల్ ప్రధాన కార్యదర్శి కిలాడీ దుర్గారావు ఆధ్వర్యంలో ఆళ్ల నాని సమక్షంలో వై. ఎస్. ఆర్. సి. పి. లో చేరారు. ఈ కార్యక్రమం లో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏ. ఎమ్. సి. మాజీ చైర్మన్ మంచెం మైబాబు, జిల్లా జె. ఏ. లో . కన్వీనర్ వై.ఎన్. వి. శివరావు పాల్గొన్నారు.



## ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.మాచర్ల నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట సతీమణి శోభారాణి , చిరుమామిళ్ళ మధుబాబు మరియు ఒక అడ్వకేట్ ఉన్నారు . స్థానిక ఎంఆర్ఓ ఆఫీసులో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) జెసి శ్యాంప్రసాద్ కి నామినేషన్ పత్రాలను అందజేశారు . బ్రహ్మారెడ్డి నామినేషన్ సందర్భంగా పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా బందోబస్తు ఏర్పాటు చేశారు .




## ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. మాచర్ల నియోజకవర్గ వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ఉదయం 11గం.ల ఏడు ని.లకు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట శర్మ పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు . స్థానిక ఎంఆర్ఓ ఆఫీసులో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) జెసి శ్యాంప్రసాద్ కి నామినేషన్ పత్రాలను అందజేశారుఈ నామినేషన్లు సందర్భంగా పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా బందోబస్తు ఏర్పాటు చేశారు .

# వైసీపీ నుంచి జనసేనలోకి భారీ చేరికలు





జనసముద్రం న్యూస్ ఏప్రియల్ 19,ఏలూరు జిల్లా , బుట్టాయిగూడెం మండలంలో బుట్టాయగూడెం కేంద్రంలో కరాటం రాంబాబు పర్యవేక్షణలో కార్యక్రమం.గొడ్డుముక్కల భాస్కర్ రావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరాయి, పోలవరం జనసేన-టీడీపీ-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు కి పెరుగుతోన్న ప్రజల మద్దతు.చేరికల అనంతరం మీడియాతో మాట్లాడిన రాంబాబు, బాలరాజు, భాస్కర్ రావు , గడిచిన ఐదేళ్లలో దుస్థితికి దిగజారిన ఏపీ మళ్ళీ కోలుకోవాలంటే కచ్చితంగా ఎన్డీఏ కూటమి గెలవాల్సిందే అని, పోలవరం అసెంబ్లీ స్థానంలో కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు 50వేల మెజార్టీతో గెలవడం ఖాయమని కరాటం రాంబాబు అన్నారు, జగన్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, వైసీపీ పట్ల కార్యకర్తల్లోనే తీవ్ర అసంతృప్తి నెలకొని ఉందని, మంచి జరగాలంటే మళ్ళీ కూటమి ప్రభుత్వమే రావాలనే కాంక్షతో తామంతా జనసేన పార్టీలోకి చేరుతున్నామని గొడ్డుముక్కల భాస్కర్ రావు చెప్పారు, వైసీపీ జగన్ పాలనతో జనం విసిగిపోయారని, ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని చిర్రి బాలరాజు పేర్కొన్నారు.

# దెందులూరు గడ్డ . మన కొఠారి అబ్బాయి చౌదరి అడ్డా





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 19 జన ప్రభంజనంలా, జన సముద్రం లా మారి మరో "సిద్ధం" సభ ఈ దెందులూరు నియోజకవర్గం లో సుమారు లక్ష మంది జన సమూహం తో దెందులూరు నియోజకవర్గం శాశన సభ్యునిగా మరో సారి నామినేషన్ వేసిన మన డైనమిక్ లీడర్ శ్రీ కొఠారి అబ్బయ చౌదరి ఈ రోజు అనగా ఏప్రిల్ 19న జరిగిన మన యంగ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి గారి నామినేషన్ కార్యక్రమాన్ని1, 00,000 లక్ష మంది జనాభా తో జయప్రదం చేసిన మన దెందులూరు నియోజకవర్గం వైస్సార్సీపీ కుటుంబం సభ్యులు అందరికి మరియు ప్రతి ఒక్క వైస్సార్సీపీ కార్యకర్తకి మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేసుకుంటూ... మీ యొక్క ఆరెపల్లి శ్రీనివాస్ గౌడ్ ఈ సారి ఎలక్షన్ లలో మన అబ్బయ్య చౌదరి అన్న గారికి ఈ దెందులూరు నియోజకవర్గం లో 50,000 మెజారిటీ తగ్గ కూడదని. దాని కోసం ప్రతి వైస్సార్సీపీ కార్యకర్త కూడా తన బాధ్యత తో దిగ్విజయం గా పూర్తి చేయాలనీ ... మనస్ఫూర్తిగా కోరుకుంటూ దెందులూరు గడ్డ.... మన కొఠారి అబ్బయ్య చౌదరి అడ్డా అని మరోసారి నిరూపిద్దాం జై కొఠారి అబయ్య చౌదరి నాయకత్వం

## ఏకాదశి రోజున... రైల్వే కోడూర్ ఎన్ డి ఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి.." ఆరవ శ్రీధర్".. నామినేషన్ వేయడం

### నరాలు తెగేలా పోరాడితేనే... యుగాలు గుర్తుంచుకునే విజయాన్ని దక్కించుకోగలం అంటున్న ఆరవ శ్రీధర్



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 19 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్ 19/4/2024 తేదీనాడు తెలుగుదేశం ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి, మాజీ తెలుగుదేశం ఇంచార్జ్ విశ్వనాథ నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, వీళ్ళ సమక్షాన రైల్వే కోడూర్ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి కి... రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి నామినేషన్ పత్రాలను ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ అభ్యర్థులు బిజెపి నాయకులు తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరం కూడా నరాలు తెగేలా పోరాడితేనే యుగాలు గుర్తించుకునే విజయాన్ని దక్కించుకోగలం అంటూ రైల్వే కోడూర్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ చెప్పుకొచ్చారు..

# కోహెడ ఎక్స్ రోడ్ చౌరస్తాకు పివి పేరు పెట్టాలి

### - సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు విజ్ఞప్తి



జన సముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 19:- ( కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రం నుండి సముద్రాల క్రాస్ రోడ్డు కలిసే ప్రధాన కూడలి (చౌరస్తా) కి భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరు పెట్టాలని పీవీ వీరాభిమాని సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు కోరారు. ఈ మేరకు శుక్రవారం రోజున ఆయన అన్నారు . ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు ప్రత్యేకంగా ఆయన విజ్ఞప్తి చేసినట్లు శుక్రవారం తెలిపారు. ఇటీవల మంజూరై డబుల్ రోడ్డు కోహెడ మండల్ కేంద్రం నుండి సముద్రాల ఎక్స్ రోడ్డు వరకు నిర్మాణం జరుగుతుందని,అదేవిధంగా జాతీయ రహదారి ఎన్ హెచ్- 743 రామాయంపేట - ఎల్కతుర్తి కీ సముద్రాల గ్రామం ఎక్స్ రోడ్డు వద్ద కలుస్తుందని ఆయన అన్నారు. ఇక్కడ ప్రధాన చౌరస్తాగా మారనున్న ఈ కూడలికి భారత మాజీ ప్రధాని పీ.వీ నరసింహారావు చౌరస్తా గా నామకరణం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఇట్టి రహదారికీ (జాతీయ రహదారి ఎన్ హెచ్ - 743 రామాయంపేట - ఎల్కతుర్తి) కీ పీవీ నరసింహారావు మార్గ్ గా నామకరణం చేసిన విషయం తెలిసిందేనని రాజు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఉప్పరపల్లి సారయ్య, మౌటం పర్శరాములు, దానవేణి సంపత్ , మహమ్మద్ నైమ్ మొద్దీన్,జంగపల్లి శ్రీకాంత్, కొనవేణి శ్రీనివాస్, కళ్లెం రాజు, వేల్పుల సధి, విశ్వబ్రాహన సంక్షేమ సంఘం సీసీపల్లి నాయకులు రేవోజు లింగచారి,గంగాధర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటరుగా కుమార్ ఎన్నిక






జనసముద్రం న్యూస్ మునుగోడు ఏప్రిల్ 19 నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నాంపల్లి మండల పరిధిలోని మాందాపురం గ్రామానికి చెందిన కుమార్ మారేపల్లి గారిని నియమించారు. కుమార్ మాట్లాడుతూ ఈ నా నియమానికి సహకరించిన జిల్లా మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిట్టెం నవీన్, యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ రవికి, నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు,సీనియర్ నాయకులకు వివిధ నాయకులకు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సోషల్ మీడియా కోఆర్డినేటర్లను నియమించినట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ పిట్టేం నవీన్ తెలిపారు.లినాంపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నూతనంగా ఎన్నికైన దేవత్ పల్లికి చెందిన ముదిగొండ సైదయ్య మాట్లాడుతూ ఈ నా ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, రాష్ట్ర కోఆర్డినేటర్ పిట్టం నవీన్ అన్నకి, యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ రవికీ, మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కోఆర్డినేటర్ కుమార్ అన్నకి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, జెడ్పిటిసిలకు ఎంపిటిసి లకు ఎంపీపీలకు వివిధ హోదాలో ఉన్న సీనియర్ నాయకులకు సైదయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. కాంగ్రెస్ పార్టీ పథకాలను సోషల్ మీడియాలో విస్తృతంగా నిర్వహిస్తానని సైదయ్య అన్నాడు.



## లావు కృష్ణదేవరాయలు ని కలిసిన జూలకంటి గౌతమ్ రెడ్డి

జనసముద్రంన్యూస్ ఏప్రిల్ 19, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. మాచర్ల నియోజకవర్గ తెలుగదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్ధి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్ధి లావు కృష్ణ దేవరాయలు ని 19.4.24 తేదీన అనగా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## హస్తం గుర్తుకు ఓటు వేసి కావూరు లావణ్య అని గెలిపిద్దాం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 19అభిమానులు నాయకులు కార్యకర్తల నడుమ కాంగ్రెస్ ఏలూరు పార్లమెంటు అభ్యర్థిగా శ్రీమతి కావూరి లావణ్య నామినేషన్ దాఖలులి2024 అంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈరోజు ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గౌరవనీయులు శ్రీమతి కావూరి లావణ్య గారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దయెత్తున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు అనుచరులు పాల్గొని ర్యాలీగా బయలుదేరి చొదిమెళ్ళ ఎంపీ క్యాంప్ కార్యాలయం నుండీ కంద్రికగూడెం అశోక్ నగర్ బ్రిడ్జి మీదుగా కె.పీ.డి.టి స్కూల్ నుండి సురేష్ చంద్ర బహుగుణ స్కూల్, ప్రభుత్వ హాస్పటల్, ఫైర్ స్టేషన్ ఎన్ఆర్ పేట్, ఇండోర్ స్టేడియం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీలో భారీగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు జెండాలతో, యువకుల జేజేలు, పిన్నలు పెద్దలు,మహిళామణుల ఆశీసులతో కోలాహలంగా కొనసాగింది. హస్తం గుర్తుకు ఓటెద్దాం కావూరి లావణ్య గారిని గెలిపించుకుందాం



## రోడ్లపైనే ధాన్యం కుప్పలు? వాహనదారులకు ఇబ్బందులు

జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 19, ( పాపన్నపేట ) పాపన్నపేటమండల కేంద్రమైన పలు గ్రామాల్లో మెదక్, బొడమట్పల్లి ప్రధాన రహదారిపై వరి ధాన్యం కుప్పలు పోయడం తో నిత్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుమెదక్ బొడమట్పల్లి జాతీయ రహదారివరి ధాన్యం పోయాడంతో నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు పోలీస్ లు అవగాహనా రైతులు ధాన్యం పోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు తెలిపారు

## నిరుపయోగంగా మినీ వాటర్ ట్యాంకులు



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 19, (పాపన్నపేట) పాపన్నపేట మండల కేంద్రమైన పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాకపోవడంతో మినీ ట్యాంకులు నిరుపయోగంగా మారాయి దీంతో తాగునీటి ఎద్దడి మొదలైంది పలు గ్రామాల్లో సింగల్ ఫేస్ బోరు మోటార్లతో మినీ ట్యాంకుల్లోకి మీరు ఎక్కించి ప్రతి కాలనీకి సరఫరా చేసేవారు ప్రస్తుతం పలు గ్రామాల్లో కొన్ని చోట్ల మాత్రమే అవి వినియోగంలోనే ఉన్నాయి కానీ కొన్ని కొన్ని వాటర్ ట్యాంకులు వృధాగా దర్శనమిస్తున్నాయి అక్కడక్కడ సింగల్ ఫేస్ మోటార్లు చెడిపోయిన వినియోగంలోకి తీసుకురా అన్నటువంటి పరిస్థితి నెలకొంది దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు



## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పింగల్ రెడ్డిని కళ్యాణోత్సవానికి ఆహ్వానించిన నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామంలో ఈ నెల 22 తారీకున జరిగే శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన దేవాలయ ఉత్సవ కమిటీ నూతన చైర్మన్ ఉడుత నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,మాజీ ఎంపిటిసి మన్నే బాలరాజు,నాయకులు రంగోల్ల వంశీ ముదిరాజ్,గడ్డమీది రాములు గౌడ్, మన్నే వెంకటేష్.

# అప్పులు ఏమో 8.50 కోట్లు..! అభివృద్ధి ఏమో శూన్యం జగన్మోహన్ రెడ్డి

### ప్రజలకు మట్టి ముంత ఇచ్చి.. ప్రజల నుంచి బంగారు చెంబు దొంగలించినట్లు ఉంది.. "జగన్ పాలన"



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 19 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తులసి రెడ్డి.. జగన్ పాలనపై మాట్లాడుతూరామాయణాన్ని కట్టే కొట్టే తెచ్చే ..అని మూడు ముక్కల్లో చెప్పినట్లు అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్, సంక్షోభంలో సంక్షేమం అని జగన్ పాలనను మూడు ముక్కల్లో చెప్పవచ్చు1956 నుంచి 2014 వరకు 58 సంవత్సరాలలో 16 మంది ముఖ్యమంత్రుల పాలన కాలంలో రాష్ట్ర వాటగా చేసిన అప్పు లక్ష కోట్ల రూపాయలు2014 నుంచి 2019 వరకు ఐదు సంవత్సరాల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిన అదనపు అప్పు రూ. 1.50 లక్షల కోట్లు2019 నుంచి 2024 వరకు ఐదు సంవత్సరాలలో జగన్ ప్రభుత్వం చేసిన అదనపు అప్పు రూ. 8.50 లక్షల కోట్లు రూ. 375 కోట్ల అప్పు కోసం జగన్ ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని తాకట్టు పెట్టింది. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే హెూల్సేల్ గా తాకట్టు పెట్టడం తథ్యంమనది వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం. వ్యవసాయానికి సాగునీటి రంగం గుండేకాయలాంటిది, ఈ రెండు రంగాలను జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బడ్జెట్ కేటాయింపులు, వ్యయం గణనీయంగా తగ్గాయి. అందువల్ల ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి కాలేదు. నిర్వహణ ఖర్చు లేక, గేట్లు, ప్రాజెక్టులు కొట్టుకు పోయాయిరోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రయాణికులు భూలోకంలో యమలోకం చూస్తున్నారురాష్ట్రంలో సంక్షేమం మేడిపండు చందం అయ్యిందిగత ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చింది గోరంత. ప్రజల నుండి లాక్కొన్నది కొండంత.బటన్ నొక్కడం ద్వారా, వివిధ పథకాల ద్వారా గత ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చింది రూ. 1,89,519 కోట్లు కాగా పన్నుల వాత, ధరల మోత, చార్జీల వాత ద్వారా ప్రజలనుండి లాక్కొన్నది రూ. 3 లక్షల కోట్లుమట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగిలించినట్టుంది జగన్ పాలన ప్రజలారా! తస్మాత్ జాగ్రత్త!

## కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పూర్తిస్థాయిలో పార్టీ అండగా ఉంటుంది:ఎమ్మెల్యే కుంభం

### ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డితో పలు అంశాలపై చర్చించిన కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజేందర్ నాయక్,ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ బానోత్ రాములు నాయక్



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ బానోతురాములు నాయక్ భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలోకలిసి ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపు కోసం లంబాడి గిరిజన ప్రజలు ఏకధాటిగా గిరిజన గ్రామా పంచాయతీలలో భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించినందుకు ధన్యవాదాలుగా ఎమ్మెల్యే ఎన్నికలలో ఏ విధంగా అయితే గిరిజన ఆదివాసి ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించారో అదేవిధంగా భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పని చేయాలని అన్నారు.అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని తండాలలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించాలని భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు.పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోయే రోజులలో సర్పంచ్ ఎంపీటీసీ,ఎంపీపీ,జెడ్పిటిసి,వార్డు సభ్యులుగా,కౌన్సిలర్లుగా తప్పకుండా కష్టపడ్డా కార్యకర్తలకు అవకాశం ఉంటుందని కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.మొదటినుంచి కష్టపడేవారు ఎవరో తనకు పూర్తిగా తెలుసు కొత్తవారిని పార్టీలో చేర్పించుకున్నంత మాత్రాన పాతవారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత నాది అన్నారు.కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పనిచేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మూడవత్ రాజేందర్ నాయక్,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# "లంచ గొండి" తనం లో"పోలీస్ శాఖ" మొదటి స్థానం

### "ఏసీబీ" నిర్వహించిన "రైడింగ్" లో వెల్లడి



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 19 ఏప్రిల్ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏసీబీ (ఆంటీ కరెప్షన్ బ్యూరో) నిర్వహించిన రైడింగ్ లో "లంచ గొండి" తనంలో ఎక్కువ శాతం పోలీస్ శాఖ అధికారులు కైవసం చేసుకున్నారు. సామాన్య ప్రజల దరఖాస్తులను స్వీకరించడంలోనూ తగిన విధంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ పూర్తిగా విఫలమైంది.తెలంగాణ హైకోర్టు కూడా కరీంనగర్ పోలీస్ శాఖను మందలించి, హెచ్చరించిన విషయం విధితమే.ఏసీబీ స్పీడుకు పోలీసు అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది. ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించుకోవడం లో కొంత మంది పోలీసు అధికారులు తమదైన శైలిలో దూసుకుపోతున్నారు.అవినీతికి పాల్పడుతున్న కొంత మంది పోలీస్ అధికారులను ట్రాప్ చేసి మరీ ఏసీబీ చిక్కించుకోంటుంది. అన్ని శాఖల్లో అవినీతి అధికారులపై ఏసీబీ ప్రత్యేక దృష్టి సారించింది. పట్టుబడుతున్న వారిలో మొదటి స్థానంలో "పోలీస్ శాఖ" కు దక్కడం వారి పనితీరుకు నిదర్శనంగా భావించవచ్చు.ప్రధానంగా హుజురాబాద్ నియోజకవర్గం లో గల వివిధ పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక నిఘా కొరవడింది. జమ్మికుంట (టౌన్) లో జూదం, మద్యం మత్తులో కొంతమంది పోలీసులు విధులు నిర్వహించడం విశేషం.మరికొందరు చేతివాటం తో చలామణిలో కొనసాగుతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో గల హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్లో ప్రశ్నించే గొంతుకలను అక్రమ కేసుల్లో ఇరికించి పైశాచిక ఆనందం పొందుతుంటారు. కొందరు యస్.హెచ్.ఓ. లు పోలీస్ శాఖ కు మచ్చ తెచ్చిన సందర్భాలు ఉన్నాయి. హెూం గార్డ్, హెడ్ కానిస్టేబుల్ నుండి మొదలుకొని యస్.ఐ, సి.ఐ. ల వరకు లంచాలను వాటాలు గా చేసుకుంటూ ఇదే ఆనవాయితీగా వస్తోంది. ఫిర్యాదు నిమిత్తం వచ్చే వారిపట్ల అమర్యాదగా ప్రవర్తిస్తుంటారు. పోలీస్ స్టేషన్ లో సార్, మేడమ్ అనే పదాలు కనుమరుగవుతున్నాయి. "ఎలక్షన్ కోడ్" ఉన్నదని తో కాకమ్మ కథలు, కబుర్లు చెబుతున్నారు.పలుకుబడి ఉన్న కాగితాలను (ఫిర్యాదులు) మాత్రమే టేకప్ చేస్తున్నారు. అలకా జనం ఇచ్చిన ఫిర్యాదులపై పెడచెవిన పెట్టారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో, హుజురాబాద్ ఏసిపి కార్యాలయంలో, జమ్మికుంట, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్లలో ఇచ్చిన ఫిర్యాదులపై "నిర్లక్ష్యం" కనబరుస్తున్నారు. తమ బాగోతాలు బయటపడతాయని గతంలో సీసీ కెమెరా పుటేజీ లను కూడా మాయం చేసిన సందర్భాలు ఆయా ఎస్.ఐ, సి.ఐ. ఏసీపి లకు దక్కింది. ఈ విషయం పై తెలంగాణ డిజిపి "రవి గుప్త" వరకు, హైకోర్టు వరకు వెళ్ళవలసి వచ్చింది. ఇప్పటికైనా "పోలీస్ శాఖ" లో మార్పు రావాల్సిందేనని ప్రక్షాళన జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సామాన్య ప్రజలు, ఫిర్యాదుదారులు, ఆర్.టి.ఐ కార్యకర్తలు, మేధావి వర్గాలు, ప్రశ్నించే గొంతుకలు, మహిళలు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓబిసి రాష్ట్ర నాయకులు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు వనం శ్రీశైలం గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓబిసి రాష్ట్ర నాయకులు గూడూరు గౌడ సంఘం అధ్యక్షులు వనం శ్రీశైలం గౌడ్ మరియు రాగీరు శంకర్ గౌడ్,జి. అశోక్ చారి,ఎం.బాబు,శేఖర్ గౌడ్,కే.రమేష్,పాండు గౌడ్,సాయినాథ్ గౌడ్,క్రాంతి గౌడ్, వెంకటేష్ గౌడ్,ఎస్.కె.చోటు,ఎం.శివాజీ గౌడ్, ఆర్.నర్సింహ్మ గౌడ్.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు పాలకూరి శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం వాసుదేవ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల బాలయ్య,సినియర్ నాయకులు కుశంగల దశరథ,వనం ఆనంద్ గౌడ్,వనం వేంకటేశ్ గౌడ్,అంకార్ల అశోక్,ముష్కే జైపాల్ రెడ్డి,జేరిపోతుల బాల్ నర్సింహ్మా,ఇసారపు రవి గౌడ్,రాంపెల్లి శ్రీనివాస్ గౌడ్,మచ్చ సుధాకర్ గౌడ్,శ్రీకాంత్,శివ,సూర్య,చందు, సాయి,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బి యన్ రెడ్డి నగర్ లో సెల్లార్ల పుట్టగొడుగులు

జనసముద్రం స్టాఫ్ రిపోర్టర్ పూర్తి వివరాలు రేపటి జనసముద్రం న్యూస్ పత్రికలో బి.యన్.రెడ్డి నగర్లో సెల్లార్ల పుట్టగొడుగులు పర్మిషన్ లేకుండా అక్రమ కట్టడాలు అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్లిన ప్రయోగం లేదు రాజకీయ అండ దండలతో సెల్లార్ల పర్మిషన్ లేకున్నా భవనాల కట్టడం అక్రమ నిర్మాలకు పాల్పడుతున్నారని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని మున్సిపల్ ఆఫీస్ అధికారులు చూస్తాం చేస్తాం అన్నట్టుగా మారిన వైనం రాజకీయ అండదండలతో బడా బాబులు అక్రమ నిర్మాణాలు



## చత్రపతి శివాజీ మహారాజ్ కు నివాళులర్పించిన బిజెపి ఎంపీ అభ్యర్థి బూర

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం నల్గొండ చౌరస్తాలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఒక ఒక సెట్ నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాసనసభ ఎన్నికల విధంగానే పార్లమెంటు ఎన్నికలు కూడా ప్రశాంతంగా నిర్వహించుకుందాం ప్రజా ప్రతినిధులకు రాజకీయ పార్టీలకు ఆర్డీవో విజ్ఞప్తి





జనసముద్రం ఏప్రిల్ 19 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.శాసనసభ ఎన్నికలు జరిగినప్పుడు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు ఏ విధంగా సహకరించారో, పార్లమెంట్ ఎన్నికలకి కూడా సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా తోడ్పాటు అందించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత ప్రజాప్రతినిధులకు సూచించారు.శుక్రవారం నాడు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలోనీ తన ఛాంబర్ లో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులతో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తీసుకోవలసిన కార్యాచరణ పై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల ప్రజాప్రతినిధులకు కొన్ని సూచనలు ఇస్తూ శాసనసభ ఎన్నికలు జరిగినప్పుడు మీ అందరి సహకారంతో దిగ్విజయంగా ఎన్నికలు నిర్వహించామని, అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలకు కూడా మీ యొక్క సహాయ సహకారాలు చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ప్రస్తుతం నామినేషన్ల పర్వం ప్రారంభమైందని, సంబంధిత రాజకీయ ప్రజా ప్రతినిధులు ఎంపీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ వేయడానికి వెళ్ళినప్పుడు ఎటువంటి గొడవలు చేయకుండా సమన్వయంతో వ్యవహరించి అధికారులకు సహకరించాలని అన్నారు. శాసనసభ ఎన్నికల అప్పుడు ఓటు వేయడానికి పోలింగ్ స్టేషన్లు ఓటర్లకు దూరమైందని ప్రజా ప్రతినిధులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురాగా అటువంటి పోలీస్ స్టేషన్లను గుర్తించి సంబంధిత ఓటర్లను దగ్గర్లో ఉన్న పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వారికి తెలియజేస్తామని అన్నారు. ఓటర్లకు ఓటు వేయడానికి ఇబ్బందులు కలక్కుండా చూస్తామని ఆయన ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఓటర్లు ఓటు వేయడానికి వెళ్ళినప్పుడు పోలింగ్ స్టేషన్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, సంబంధిత ప్రజాప్రతినిధులు ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఏమైనా సలహాలు, సూచనలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని పార్లమెంట్ ఎన్నికలు మాత్రం ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని ఆయన అన్నారు. అలాగే శనివారం నాడు కొత్తగూడెం స్ట్రాంగ్ రూమ్ నుంచి ఈవీఎం మిషన్లు వస్తాయని, వాటిని భద్రాచలంలోని డిగ్రీ కళాశాలలో భద్రపరుస్తామని అందుకు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా డిగ్రీ కాలేజీకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ మనిధర్ ,వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు షీల్డ్ మెడల్స్ బహుకరణ

జనసముద్రం న్యూస్ మునగాల ఏప్రిల్ 19 సాయి గాయత్రి విద్యాలయలో ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు అబాకస్ పై నిర్వహించిన పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు షీల్డ్ మరియు మెడల్స్ స్థానిక ఏ ఎస్ ఐ శ్రీ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహూకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ అరవపల్లి శంకర్ పాఠశాల చైర్మన్ శ్రీమతి ఉషారాణి ఏవో శ్రీ ఆర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు వారు సాధించిన మార్కులఆధారంగా మెడల్స్ బహూకరించారు అదేవిధంగా అబాకస్ పై నిర్వహించిన పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే ఇలాంటి పరీక్షలలో నైపుణ్యం సంపాదించి తద్వారా అందరూ ఉన్నత స్థితికి చేరాలని ఇలాంటి పరీక్షలు నిర్వహించి బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని కొనియాడారు ఇలాంటి అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం కలిగిన పాఠశాలలో పిల్లలు చదవడం అదృష్టంగా భావించాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు తన ఆశీస్సులను అందిస్తూ తెలియజేశారు ఇలాంటి పరీక్షలు మరెన్నో భవిష్యత్తులో నిర్వహించాలని ఆయన యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ అరవపల్లి శంకర్ మాట్లాడుతూ తరగతి గదిలో పాఠ్యాంశానికి సంబంధించిన పుస్తకాలు ఏ



కాకుండా అబాకస్, వేదిక్ మాస్, ప్రాబ్లం సాల్వింగ్, రీజనింగ్ లాంటి వాటిలో కూడా నైపుణ్యం సాధించడానికి ప్రతి ఉపాధ్యాయుడు ఉపాధ్యాయురాలు కృషి చేస్తే పిల్లల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా ఉంటుంది అని ప్రతివారు తల్లిదండ్రుల సహకారంతో ఇలాంటివి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని వచ్చే సంవత్సరం మరింత మంది విద్యార్థులు ఇలాంటి పథకాలు అందుకునే విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నానని వారికి ఎల్లవేళలా యాజమాన్యంగా ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు

## :అట్టహాసంగా జరిగిన విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని చిన్ని నామినేషన్-పాల్గొన్న గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.19. చిన్ని నామినేషన్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న వెనిగండ్ల రాము, గుడివాడ టిడిపి నాయకులు. చిన్నిను-ఆలిగనం చేసుకుంటూ అభినందనలు తెలిపిన రాము.వెనిగండ్ల రాము పాయింట్స్ ప్రభంజనంలా కేశినేని చిన్ని నామినేషన్ వేడుకలు జరిగాయి.ఎన్డీఏ కూటమి శ్రేణుల ఉత్సాహం, ప్రజల ఆదరణ చూస్తుంటే విజయవాడ పార్లమెంట్ స్థానం టిడిపి దేనని తేటతెల్లమవు తుంది.సంబరంలా జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. ఈనెల 22వ తేదీ గుడివాడలో విజయోత్సవ వేడుకల మాదిరి, నా నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. నామినేషన్ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గంలోని టిడిపి మరియు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్న ఎన్టీఆర్ అభిమానులు-గుడివాడ నియోజకవర్గ ప్రజానీకం పాల్గొనాలని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను.ఎక్కడికక్కడ జరుగుతున్న టిడిపి అభ్యర్థుల నామినేషన్ల జాతర చూస్తుంటే, ప్రజల తీర్పు స్పష్టంగా తెలుస్తుంది.

## మేమంతా సిద్ధం టీం బలభద్రపురం వైఎస్ఆర్సిపి

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,ఏప్రిల్:19కాకినాడ జిల్లా కాకినాడలో జరుగుతున్న మేమంతా సిద్ధం బహిరంగ సభకు బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం నుండి బయలుదేరిన కార్యకర్తలు నాయకుల బస్సులను జండా ఊపి ప్రారంభించిన బిక్కవోలు మండలం వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నల్లమిల్లి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ఐదు సంవత్సరాలలోనూ కుల మత వర్గ రాజకీయ వేదాలు లేకుండా తనకు ఓటు వేయను వారికి కూడా పతి సంక్షేమ పథకం అందాలని చెప్పి దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రతి గడపకు సంక్షేమందేలా వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి వాళ్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధి చేకూర్చాడని అలాగే అనపర్తి నియోజకవర్గం లో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అతని సహకారంతో మునిపెన్నడూ లేనివిధంగా గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుంగ రామారావు, ఎంపీటీసీలు సబ్బేళ్ల సుజాత వీర రాఘవరెడ్డి ,మేడపటి ఆనంద్ రెడ్డి ,చిన్నం వీర రాఘవరెడ్డి దేవస్థానం చైర్మన్లు ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, కర్రీ వీరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు తేతల శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి సత్తిరెడ్డి ,సత్తి శ్రీనివాస్ రెడ్డి ,పడాల వెంకటరెడ్డి, కొవ్వూరి వీర మోహన్ రెడ్డి,



నల్లమిల్లి రత్నారెడ్డి, కొవ్వూరు వెంకటరెడ్డి, తాతయ్య నాయుడు, దాలియా మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు యువతీ యువకులు మళ్లీ జగనన్నను సీఎం, డాక్టరన్న ఎమ్మెల్యే చేసుకోవడానికి మేమంతా సిద్ధం అని తెలియజేశారు హలో వన్స్ మోర్ వైసిపి , అనపర్తి గడ్డ డాక్టరన్న అడ్డ అనే నినాదాలతో జగనన్న మేమంతా సిద్ధం సభకు బయలుదేరారు

## భువనగిరి పార్లమెంట్ కు రెండు రోజుల్లో మొత్తం 8 నామినేషన్లు

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:**

**జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంటుకు సంబంధించి శుక్రవారం రెండవ రోజు 5 నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం 3 నామినేషన్లు దాఖలు కాగా శుక్రవారం ఐదు నామినేషన్లతో మొత్తం రెండు రోజుల్లో 8 నామినేషన్లు అయ్యాయి.గురువారం స్వతంత్ర అభ్యర్థులుగా రెండు కాగా శుక్రవారం మూడు నామినేషన్లు.పార్టీల నుండి నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి.బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.23న భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు.**





## క్యాంపు కార్యాలయంలో ఇరవైనాలుగు గంటలు అందుబాటులో ఉంట

### ఎవరికి ఏసమస్య వచ్చిన మధ్యవర్తిత్వం లేకుండా కార్యాలయానికి వచ్చి నేరుగా సంప్రదించండి

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మండల కేంద్రంలోని చొప్పదండి శాసనసభ నియోజకవర్గ కార్యాలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలసి సతీసమేతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి అడుగుపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాంపు కార్యాలయం కేంద్రంగా చొప్పదండి నియోజకవర్గ ప్రజల సమస్యలే పరిష్కారంగా పనిచేస్తానని, 24గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎవరికి ఏసమస్య వచ్చిన మధ్యవర్తిత్వం లేకుండా కార్యాలయానికి వచ్చి నేరుగా తననే సంప్రదించాలని వాటి పరిష్కార మార్గాల కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## కోహెడ లో ఘనంగా కొనసాగుతున్న కళ్యాణోత్సవాలు

### శనివారం జాతర ఉత్సవాలు ఆదివారం రథోత్సవం



జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 19 :(కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి మరియు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారల దేవస్థానం హరిహర క్షేత్రం కోహెడలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం జాతర ఉత్సవాలు జరగనున్నాయి. పంచాహ్నిక వార్షిక కళ్యాణోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రోజు ఉదయము సాయంత్రం వేళ హెూమాధి కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లకిలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ప్రతినిధిగా చక్ర పెరమాండ్లను పల్లకిలో స్వామివారి ఆలయం చూట్టు ప్రదక్షిణ పూర్వకముగా పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ అర్చక నిర్వహకులు డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అలాగే శనివారం రోజు బేరీ పూజ శకతోత్సవం బండ్లు తిరుగుట జాతర ఉత్సవాలు స్వామివారి సేవ, శోభాయాత్ర అన్నదానం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అలాగే ఆదివారము రోజున ఉదయం 5 గంటలకు రథోత్సవము కన్నుల పండుగ జరుగుతుంది అని, సాయంత్రము వేళలో నాకబలి ,సప్తవర్ణాలు ఏకాంత సేవ తదితర కార్యక్రమాలతో వార్షిక కళ్యాణోత్సవాలు ముగుస్తాయని అన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో అగ్నికులు శ్రవణ్ కుమార్ చార్యులు వైదిక నిర్వాహకులు ప్రసాద్ రావు శర్మ, పుష్పేంద్ర నాథ మిశ్రా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి .... జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్

జనసముద్రం : ఏప్రిల్ 19 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

మే 18 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్యభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో పాలిటెక్నిక్ డిప్లోమా కోర్సులో ప్రవేశం కొరకు అనాధ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాధ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఎంపికైన బాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించనున్నట్లు తెలిపారు.

ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు ), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, 2 పాస్పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం నందు శ్రీనివాస థియేటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 18వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.



## మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన జెడ్పిటిసి ప్రణీత పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలోని బ్రాహ్మణపల్లి మెయిన్ రోడ్డులో వందన మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను బీబీనగర్ మండల జెడ్పిటిసి ప్రణీత పింగల్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమాని మాజీ ఎంపీటీసీ దాసమోని వెంకటేష్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలిపింగల్ రెడ్డి,శ్రీశైలం,రామాంజనేయులు అజయ్,కృష్ణ,వీరస్వామి శేఖర్,సుధాకర్, లింగారెడ్డి, సత్తిరెడ్డి, సత్యనారాయణ,సుదర్శన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఏప్రిల్17,18 తేదీలలో భద్రాచలం దివ్య క్షేత్రంలో జరిగిన శ్రీరామనవమి, పట్టాభిషేకం మహోత్సవాలను జయప్రదంగా నిర్వహించిన అధికారులను సన్మానించిన దేవాదాయ కమిషనర్

జన సముద్రం ఏప్రిల్ 19 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. భద్రాచల శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారికల్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులు, ఆలయ అర్చక బృందాన్ని సమాచార పౌర సంబంధాలు, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ మంత్రి ప్రగడ .హనుమంత రావు గురువారం భద్రాచలంలో ఘనంగా సన్మానించారు. ఈ.ఓ. రమాదేవితో పాటు , వివిధ విభాగాల అధికారులను కమీషనర్ సన్మానించారు.

## జనసముద్రం రిపోర్టర్ పై దాడి చేసిన వ్యక్తుల పై ఎఫ్ఐఆర్ నమోదు


FIRST INFORMATION REPORT

జనసముద్రం : ఏప్రిల్ 19 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో తేదీ : 22-3-2024 శుక్రవారం రోజు జనసముద్రం పత్రికలో పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ గా పనిచేస్తున్న బొబ్బిలి సత్యనారాయణ పై రాఘవపూర్ గ్రామంలో తాను గతంలో రాసిన వార్తా కథనాలు , ఫిర్యాదుల పై ,ఆర్టిఐ దరఖాస్తులు చేసినందుకు వారిపై పగను పెంచుకొని కుట్రపూరితంగా దౌర్జన్యంగా రాత్రి 9:20 నిమిషాలకు బొబ్బిలి సత్యనారాయణ 2-12 ఇంట్లోకి దౌర్జన్యంగా చొరబడి భౌతిక దాడి చేశారు. ఈ దాడిలో బొబ్బిలి సత్యనారాయణ ను వారి తండ్రి బొబ్బిలి రాయమల్లు ను పిడిగుద్దులతో గుద్ది వారి ఇంట్లో ముఖ్యమైన పత్రాలను బయట రోడ్డు మీద పడేశారు. ఈ సంఘటనపై తేదీ : 23 మార్చి 2024 శనివారం రోజు తనపై జరిగిన భౌతిక దాడి పై బసంత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విచారణ చేపట్టి తేదీ : 23 మార్చి 2024 శనివారం రోజు ఎఫ్ఐఆర్ చేశారు.

## భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పై కేసు నమోదు



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పై భుకబ్జా కేసు నమోదు అయింది.తుర్కయంజాల్ సర్వేనెంబర్ 501లో 200 గజాల ప్లాట్ కబ్జా చేశారంటూ ఫిర్యాదు చేసిన మహిళ.ఆదిభట్ల పిఎస్ లో కిరణ్ కుమార్ రెడ్డి పై సెక్షన్ 447,427,506 కింద కేసు నమోదు అయింది.



## ప్రచారం ప్రారంభం చేసిన టిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్

### ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి గుంతకల్లు జగదీశ్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్"

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 19 దినసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మండలం అరవపల్లి గ్రామంలో శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించే వేద పండితులు ఆశీర్వాదం తీసుకొని భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ప్రచారాన్ని ప్రారంభించేశాడు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ నేతృత్వంలో భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలుచేసి, రోడ్ షో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ,సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్న జెడ్పీ చైర్మన్ లు గుజ్జ దీపికా యుగేందర్ రావు , ఎలిమినేటి సందీప్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ , మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ మరియు స్థానిక నాయకులు ముఖ్య కార్యకర్తలు మాజీ సర్పంచులు జడ్పిటిసిలు ఎంపిటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా...ముఖ్య ప్రణాళిక అధికారి జి.రవిందర్

జనసముద్రం : ఏప్రిల్ 19 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పంట కోత ప్రయోగాల ద్వారా దిగుబడి అంచనా వేయడం జరుగుతుందని ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్ తెలిపారు. శుక్రవారం డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఉప సంచాలకులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలను పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం మండలంలోని రాచపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 397 లోని పి.లక్ష్మయ్య పొలంలో నిర్వహించడం జరిగింది. పంట పొలంలో ఎంపిక చేసిన భూభాగంలో వరి పంటను 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పుతో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగిందని, ఇందులో 24 కిలోల 250 గ్రాముల దిగుబడి వచ్చిందని అన్నారు.అనంతరం గ్రామంలో ఐకెపి సెంటర్ ను పరిశీలించి దిగుబడుల వివరాలు, తేమ శాతం, ధరల వివరాలు తెలుసుకొన్నారు . అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది అంతేకాకుండా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉపగణాంక అధికారులు, మండల ప్రణాళిక అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని పంట కోత ప్రయోగాలు సూపర్విజన్ చేయాలని, ఇందులో వెరైటీలు, ధరలు అడిగి తెలుసుకోవాలని ఇట్టి ధాన్యము వినియోగం ఏ



విధంగా జరిగిందో కూడా తెలుసుకోవాలని, యాన్యువల్ సర్వే ఆఫ్ ఇండియా ఇండస్ట్రీస్ కు సంబంధించిన సర్వే ప్రగతి నివేదికలు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపగణాంక అధికారులు శ్యాంసుందర్, నగేష్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, గురువయ్య, షబానా,మండల ప్రణాళిక, స్టాటిస్టిక్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

మహబూబాబాద్, జిల్లా జనసముద్రం న్యూస్ ఏప్రిల్.19మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి నామినేషన్ రెండవరోజు అయిన శుక్రవారం న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ములుగు నియోజకవర్గం, మదనపల్లి గ్రామానికి చెందిన పోరిక బలరాం నాయక్ %ం/శీ% లచ్చు నాయక్ 60 సం.లు మహబూబాబాద్ ఎమ్మెల్యే, డాక్టర్ బానోత్ మురళి నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, వెన్నం శ్రీకాంత్ రెడ్డి లతో కలసి 2 సెట్ల నామినేషన్ ను , పినపాక నియోజకవర్గం మణుగూరుకు చెందిన స్వతంత్ర అభ్యర్థిగా పాల్వంచ దుర్గ %ఎ/శీ% సత్యనారాయణ 35 సం. లు, 1 సెట్ నామినేషన్ ను, ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం ,ముదిగొండ గ్రామానికి జాటోత్ రఘు నాయక్ తండ్రి లాల్ సింగ్ 32 సం. లు 1 సెట్ నామినేషన్ ను, నర్సంపేట నియోజకవర్గం, ఇటుకాలపల్లి గ్రామం, ఏనుగుల తండా కు చెందిన స్వతంత్ర అభ్యర్థి బోడ అనిల్ నాయక్ తండ్రి మంగ్య 1 సెట్ నామినేషన్ ను రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ రోజు మొత్తంగా 4 నామినేషన్లు దాఖలు కాగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి రెండురోజులకు గాను 5 నామినేషన్లకు గాను 6 సెట్ల పత్రాలు దాఖలు అయినాయి.ఈ నామినేషన్ ప్రక్రియలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, శ్రీజ, ఎం.డేవిడ్, ఆర్డీఓ లు అలివేలు, నరసింహరావు,



ఎం.ఆర్.ఓ లు భగవాన్ రెడ్డి,దామోదర్, శ్వేత, సునీల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి ఓటు అడిగే హక్కు లేదు

### మోడీ కేసీఆర్ ఇద్దరు దొంగలే

### పదేళ్ల పాలనలో బిజెపి చేసింది శూన్యం

### మోడీ ఉత్తర భారతదేశం మీద ఉన్న ప్రేమ తెలంగాణ మీద లేదు

### కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో అవినీతి..... మయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 19 బిజెపికి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బుక్య మురళి నాయక్ అధ్యక్ష వహించగా ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మోడీ కేసీఆర్ ఇద్దరు దొంగలే అని ఎద్దేవా చేశారు. మోడీకి ఉత్తర భారతదేశం కున్న ప్రేమ తెలంగాణ ప్రాంతం మీద లేదన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లు అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. ప్రజల కు ఈ పదేళ్ల కాలంలో చేసింది ఏమీ లేదన్నారు. గాంధీ కుటుంబం స్వాతంత్రం వచ్చినప్పటి నుండి పేదలకు సేవ చేసి ఎస్సీ, ఎస్టీలకు ఇందిరాగాంధీ హయాంలో రిజర్వేషన్లు కల్పించిందన్నారు. ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేపతకాలు అందించిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వం దక్కింది అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సరుకులు ప్రజలకు చేరవేస్తుందన్నారు. బలరాం నాయక్ గెలుపు తధ్యమని రాష్ట్రంలో మెజార్టీ ఇచ్చేది మహబూబాబాద్ మొదటి స్థానంలో ఉండాలన్నారు. రెండో స్థానంలో ఖమ్మం ఉండాలన్నారు. 14 సీట్లు, 14 పార్లమెంటు స్థానాలు గెలిచి రాహుల్ గాంధీని ప్రధాన చేయడమే లక్ష్యమని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను అక్కున చేర్చుకోలేకపోయదన్నారు. మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు దోచిపెట్టిందన్నారు. సామాన్య ప్రజలను దోచి పెట్టలేదు అన్నారు. బిజెపి పాలనలో సామాన్య ప్రజలకు చేసింది ఏం లేదు అన్నారు. బడా పారిశ్రామిక వేతలకు రుణాలు ఎగ్గొట్టిన వారికి బాసటగా నిలిచిందన్నారు. బ్యాంకుల దివానా తీసిన చరిత్రలో మోడీ నెంబర్ వన్ ఉన్నారన్నారు. పేద ప్రజలను సామాన్య ప్రజలను ఏనాడు పట్టించుకోని మోడీ రోజుకు కొత్త డ్రెస్ వేసుకొని ఆయా దేశాలు తిరుగుతున్నాడు అన్నారు. ఉత్తర భారత దేశంలోని గుజరాత్ రాష్ట్రంలో 7 మంత్రు పదవులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కి 12 మంత్రి పదవులు ఇచ్చారని అలాగే వేలకోట్ల రూపాయలు ఉత్తర భారతదేశానికి కేటాయించి దక్షిణ భారతదేశానికి మొండిచేయి చూపించారని కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వము పదివేల కోట్ల రూపాయలు ఇచ్చాడని చెప్పడం ఆశపదంగా ఉందని అలాగే రాష్ట్రం నుండి జీఎస్టీ రూపాన వేలకోట్ల రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్ కు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చినప్పటికీ రాష్ట్రనికి ఎలాంటి నిధులు ఇవ్వలేదని, విభజన హామీలు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఉన్నప్పటికీ గడిచిన 15లలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఊస ఎత్తకుండా ఇక్కడ ఇవ్వలేమని సొంత రాష్ట్రమైన గుజరాత్ తరలించారు అన్నారు. మరియు కోచ్ ఫ్యాక్టరీ కూడా ఇవ్వలేదని పదేళ్ల పాలల్లో రాష్ట్రానికి చెప్పు దగ్గర ఏ ఒక్క



ప్రాజెక్టు జాతీయ హోదా ఇవ్వలేదని నీటిపారుదల శాఖకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఒక గిరిజన యూనివర్సిటీ ఈ ఎన్నికల ముందు హడావుడిగా కిషన్ రెడ్డి ప్రారంభించారని ఇదే మేడారం జాతరకు ఉత్తర భారత దేశంలోని జరిగే పెద్ద కుంభమేళాకు మూడు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, ఉత్తర భారత దేశంలో జరిగే కుంభమేళాకు వందల కోట్ల రూపాయల కేటాయించి గంగానది ప్రక్షాళన అంటూ వందల కోట్ల రూపాయలు వెచ్చించారని, ఉత్తర భారతదేశంపై అందులో తెలంగాణ ఏర్పడ్డాక అనేక సంక్షేమ పథకాలకు రైతులకు కోతపెట్టాడని, రైతు పండించిన పంటకు బోనస్ వరి అనేక రకాల పంటలకు గిట్టుబాటు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. తెలంగాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మానుకోట బహిరంగ సభ నుండి కేసీఆర్ కు సవాల్ విసురుతున్న అక్కడక్కడ కేసీఆర్ అవాకులు చివాకులు మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నీ పట్టుకొని లిల్లీపుట్ అనడం సరైనది కాదు అన్నారు. కెసిఆర్ అక్కడక్కడ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 28 మంది నాకు టచ్ లో ఉన్నారని మీ సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ల తర్వాత బిజెపిలో చేరుతారని అనడం ఆశ పదం అన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని మానుకోట గడ్డ నుండి సవాల్ విస్తరితనాన్ని తెలిపారు. బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించి కేంద్రంలో ఉన్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్మన్నారు. 14 ఎంపీ సీట్లను 14 కాంగ్రెస్ గెలుచుకుంటుందని అలాంటి సందేహమేం లేదని తెలిపారు. ప్రతి కార్యకర్త ఓటు వేసి బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. శిశు సంక్షేమ మంత్రి సీతక్క మాట్లాడుతూ బలరాం నాయక్ భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. గతంలో అన్న చెల్లెల వలె ఉన్నామన్నారు. బలరాం నాయక్ బోలా శంకరుడని ఆయనకు ఎలాంటి పాపాలు తెలవదు అన్నారు. గతంలో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేపతకాలు తెచ్చిన అన్నారు. ఈ బహిరంగ సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, అధ్యక్షత వహించారు పాలకుర్తి ఎమ్మెల్యే యశోశ్విని రెడ్డి, ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తుమ్మల నాగేశ్వరరావు, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ రామచంద్రనాయక్, దొంతు మాధవరెడ్డి, నాయకులు కార్యకర్తలు అభిమానులు సుమారు 30 వేల మంది ఈ బహిరంగ సభకు హాజరయ్యారు.



## జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయ్ ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల19 శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయ్ నేతృత్వంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.పట్టణంలోని ఆయుష్ హాస్పిటల్ ను పరిశీలించినప్పుడు ఆసుపత్రిలోని పరిసర ప్రాంతాలు మరియు ఆసుపత్రిలోని వార్డులలో పరిసరాల పరిశుభ్రత లోపించిందని, రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని హాస్పిటల్ అధికారులను మందలించారు. ఆరోగ్య హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను పరిశీలించినప్పుడు రికార్డుల నిర్వహణ సరిగా లేనందున షో కాజు నోటీసు జారీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ తనిఖీలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందు శ్రీ, డి.పి. హెచ్.ఎన్.కావేటి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మండల కోఆర్డినేటర్ గా ఎన్నికైన ముదిగొండ సైదయ్య

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 19నాంపల్లి మండల టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నూతనంగా ఎన్నికైన దేవత్ పల్లికి చెందిన ముదిగొండ సైదయ్య మాట్లాడుతూ ఈ నా ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, రాష్ట్ర కోఆర్డినేటర్ పిట్టం నవీన్ అన్నకి, యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ రవికీ, మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కోఆర్డినేటర్ కుమార్ అన్నకి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, జెడ్పిటిసిలకు ఎంపిటిసి లకు ఎంపీపీలకు వివిధ హోదాలో ఉన్న సీనియర్ నాయకులకు సైదయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. కాంగ్రెస్ పార్టీ పథకాలను సోషల్ మీడియాలో విస్తృతంగా నిర్వహిస్తానని సైదయ్య అన్నాడు.

# ఇన్ఫీ బంపర్ డివిడెండ్ ఎఫెక్ట్.. నారాయణ మూర్తి మనుమడికి రూ.4.2 కోట్ల లాభం



ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి ఐదు నెలల మనుమడు ఏకగ్రహ్ రోహన్ మూర్తి పంట పండింది. ఇటీవలే తన మనుమడికి నారాయణ మూర్తి.. సంస్థలో 15 లక్షల షేర్లను కానుకగా ఇచ్చేశారు. ఇప్పుడు ఏకగ్రహ్ రోహన్ మూర్తికి ఆ 15 లక్షల షేర్లే రూ.4.20 కోట్లు సంపాదించి పెట్టాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి మెరుగైన ఆర్థిక ఫలితాలు ప్రకటించిన ఇన్ఫోసిస్ యాజమాన్యం.. ఒక్కో షేర్‌పై ఫైనల్ అండ్ స్పెషల్ డివిడెండ్ రూ.28 ప్రకటించింది. డివిడెండ్, స్పెషల్ డివిడెండ్‌కు ఆమోదం తెలిపేందుకు వచ్చేనెల 31న ఇన్ఫోసిస్ వార్షిక వాటాదారుల సమావేశం జరుగుతుంది. జూలై ఒకటో తేదీ నుంచి డివిడెండ్ చెల్లింపులు జరుగుతాయని ఇన్ఫీ తెలిపింది. నారాయణమూర్తి కానుకగా ఇచ్చిన 15 లక్షల షేర్లపై రోహన్‌మూర్తికి రూ.240 కోట్ల ఆస్తి కలిగింది. ఇది దేశంలోని ఐటీ దిగ్గజాల్లో ఒక్కటిగా నిలిచిన ఇన్ఫీలో యువ మిలియనీర్ వాటాదారుడిగా మార్చేసింది. తాజాగా ఇన్ఫీ ప్రకటించిన ఫైనల్, స్పెషల్ డివిడెండ్ కలుపుకుంటే రోహన్ మూర్తికి రూ.4.2 కోట్ల లాభం వచ్చింది. నారాయణ మూర్తి కొడుకు రోహన్ మూర్తి- అపర్ణ కృష్ణన్ దంపతుల కొడుకే ఏకగ్రహ్ రోహన్ మూర్తి. నారాయణ మూర్తికి ఏకగ్రహ్ మూడో మనుమడు. అక్షతామూర్తి- బ్రిటన్ ప్రధాని రిషి సునక్ దంపతుల ఇద్దరు కూతుళ్లు నారాయణ మూర్తి ఇద్దరు మనుమలు.

# ఫైనాన్సియల్ స్టాక్స్ దన్నుతో వరుస నష్టాలకు తెర.. 599 పాయింట్ల లబ్ధి పొందిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లలో నాలుగు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో నాలుగు రోజులుగా దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ దాడికి తక్షణం ప్రతీకారం తీర్చుకోబోమని ఇరాన్ ప్రకటించడంతోపాటు విదేశీ ఇన్వెస్టర్ల షార్ట్ కవరింగ్ కొనుగోళ్ల మద్దతు, ఫైనాన్సియల్ స్టాక్స్ దన్నుతో శుక్రవారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. ఇరాన్‌లో మూడు పేలుళ్లు సంభవించడంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ శుక్రవారం ప్రారంభంలో 672 పాయింట్లు పతనమైంది. కానీ మధ్యాహ్నం ట్రేడింగ్ ముగిసే సమయానికి 599 పాయింట్ల లబ్ధితో 73,088 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ ఇంట్రాడే ట్రేడింగ్ లో 21,778 పాయింట్ల కనిష్టానికి పడిపోయి, చివరకు151 పాయింట్లతో 22,147 పాయింట్ల లాభంతో స్థిర పడింది. బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, గ్రాసిం ఇండస్ట్రీస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్, భారతీ ఎయిర్ టెల్, విప్రో, టెక్ మహీంద్రా, ఐటీసీ, టాటా స్టీల్ 1-3 శాతం మధ్య లాభ పడ్డాయి. హెచ్ సీఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టీసీఎస్, ఎల్ అండ్ టీ, టాటా మోటార్స్ షేర్లు నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ 0.39 శాతం, స్మాల్ క్యాప్ 0.04 శాతం నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ ఫైనాన్సియల్ సర్వీసెస్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్సులు ఒక శాతం చొప్పున లాభ పడితే, నిఫ్టీ రియాల్టీ 0.7 శాతం పతనమైంది. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ పై రూపాయి మారకం విలువ రూ.83.46 వద్ద కొనసాగుతున్నది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 86.35 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.




# కోలుకున్న స్టాక్ మార్కెట్లు

ముంబై, ఏప్రిల్ 19: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. బ్యాంకింగ్, వాహన రంగ షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు తోడవడంతో వరుసగా నాలుగు రోజులు భారీగా పతనమైన సూచీలు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వారాంతం ట్రేడింగ్ ముగిసే సరికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 599.34 పాయింట్లు ఎగబాకి తిరిగి 73 వేల పాయింట్ల పైన 73,088.33 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 672 పాయింట్లు పెరిగిన విషయం తెలిసిందే. అలాగే మరో సూచీ నిఫ్టీ సైతం 151.15 పాయింట్లు అందుకొని 22,147 వద్ద స్థిరపడింది. మధ్యాహ్నం వరకు నష్టాల్లో ట్రేడైన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలతో భారీగా పుంజుకున్నాయి. అలాగే మహీంద్రా, మారుతి, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటీసీ, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్‌లు ఒక్క శాతానికి పైగా బలపడ్డాయి. ఎస్బీఐ, హెచ్‌యూఎల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్, కొటక్ బ్యాంక్, సన్‌ఫార్మాలు కూడా పెరిగాయి. హెచ్‌సీఎల్ టెక్, నెస్లెలు ఒక్క శాతానికి పైగా నష్టపోయాయి. వీటితోపాటు ఎల్‌అండ్‌టీ, టాటా మోటర్స్, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీలు పతనం చెందాయి. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్, మెటల్, ఆర్థిక సేవలు, కన్స్యూమర్ డ్యూరబుల్, కమోడిటీ రంగ షేర్లు లాభాల్లో ముగియగా..ఐటీ, టెలికం, యుటిలిటీ, రియల్టీ, టెక్ రంగ షేర్లు నష్టపోయాయి. ఈ వారంలో సెన్సెక్స్ 1,156,57 పాయింట్లు(1.55 శాతం), నిఫ్టీ 372.40 పాయింట్లు(1.65 శాతం) చొప్పున పతనం చెందాయి.



### మళ్లీ 74 వేలకు బంగారం ధర

రోజు రోజుకు సామాన్యుడికి అందనంత స్థాయికి చేరుకుంటున్నది బంగారం. శుక్రవారం బంగారం ధర మరో రికార్డు స్థాయి రూ.74 వేల మార్క్‌ను అధిగమించింది. ఈ రికార్డుకు చేరుకోవడం ఇదే తొలిసారి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర మరో రూ.400 అందుకొని రూ.74,100కి చేరుకున్నది. పసిడితోపాటు వెండి రూ.100 అందుకొని రూ.86,600 పలికింది. ఇటు హైదరాబాద్‌లో రూ.540 పెరిగిన 24 క్యారెట్ పుత్తడి ధర రూ.73,800 నుంచి రూ.74,340కి చేరుకున్నది. అలాగే 22 క్యారెట్ ధర రూ.500 అందుకొని రూ.68,150 పలికింది. వెండి మాత్రం రూ.90 వేల వద్ద స్థిరంగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,390 డాలర్లకు చేరుకున్నది.



# మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పలుచోట్ల పంట నష్టం

### అయోమయానికి గురవుతున్న రైతులు

**చింతపల్లి ఏప్రిల్ 19 (జన సముద్రం న్యూస్ చింతపల్లి) :** చింతపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన వర్షపాతం నమోదయింది చింతపల్లి మండలంలోని శుక్రవారం రోజు సాయంత్రం సమయంలో ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురిసింది కొన్నిచోట్ల పంట నష్టంతో పాటు విద్యుత్ తీగలు తెగిపడాయి, ఈదురు గాలులకు మామిడికాయలు రాలడంతో చేతికొచ్చిన పంట కళ్ళ ముందే ఆవిరైపోతుంటే రైతన్నలు ఏమి చేయలేక కన్నీరు మున్నీరయ్యారు, ఇదిలా ఉండగా రైతన్న ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట ఈదురు గాలులకు అస్తవ్యస్తం కావడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు మాల్ వెంకటేశ్వర్ నగర్ లో వర్షం కారణంగా రోడ్డుపై వరద ప్రవహించడంతో వాహనదారులకు అక్కడక్కడ ఇబ్బందికి గురయ్యారు మాల్ ,పొల్లపల్లి రాంనగర్ మదనపురం, కుర్మడ్, కుర్మపల్లి వింజమూరు,చింతపల్లి,గ్రామాలలో తీవ్రపంట నష్టం జరిగినట్టు రైతులు వెల్లడించారు.



# చెరువు మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### తుంగతుర్తి తహసిల్దార్ రమణారెడ్డి

తుంగతుర్తి సూర్యాపేట జిల్లా ఏప్రిల్ 19 జన సముద్రం న్యూస్ : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని పల్లె చెరువు నుంచి కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తుండడంతో గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు అడ్డగించారు. ఫోటోలు తీసి కలెక్టర్ వెంకట్రావుకు ఈ విషయాన్ని తెలియజేయడంతో స్పందించిన కలెక్టర్ తుంగతుర్తి తాసిల్దార్ రమణారెడ్డికి తెలియజేయడం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే మట్టి తరలించకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వెంటనే పనులను నిలిపివేశారు. తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు.

General Insurance Corporation
आपत्काले रक्षिष्यामि
GIC

LIC
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

# బీమా సంస్థలపై గురి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: ప్రభుత్వ రంగ బీమా సంస్థలైన జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జీఐసీ), లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ)ల్లో వాటాల ఉపసంహరణకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. జీఐసీ కోసం నిర్వహించిన రోడ్‌షోల్లో మదుపరుల నుంచి మంచి స్పందన రావడంతో ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) పెట్టుబడుల ఉపసంహరణకు ఆర్థిక మంత్రిత్వ శాఖ లైన్ చేసినట్టు సంబంధిత ఓ అధికారి చెప్తున్నారు. ఇందులో భాగంగానే జీఐసీలో దాని షేర్ల విలువ ఆధారంగా 10 శాతం వాటా విక్రయానికి యోచిస్తున్నట్టు ప్రముఖ వార్తా ఏజెన్సీ రాయిటర్స్ శుక్రవారం తెలిపింది. స్టాక్ మార్కెట్‌లో ప్రస్తుత జీఐసీ షేర్ విలువ ప్రకారం ఈ వాటా అమ్మకంతో ఖజానాకు దాదాపు రూ.5,700 కోట్ల ఆదాయం రావచ్చని అంచనా. గడిచిన 6 నెలల్లో జీఐసీ షేర్ల విలువ సుమారు 45 శాతం పెరగడం గమనార్హం.

# అభివృద్ధి చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారిని ఆశీర్వదించండి..!

### రాప్తాడు మండలం గంగలకుంట గ్రామంలో ప్రచారం చేసిన సీనియర్ నాయకులు తోపుదుర్తి చందు భార్యతో పుదుర్తి శైలజా రెడ్డి , గంగుల భానుమతి .

జనసముద్రం న్యూస్, రాప్తాడు మండలం ,ఏప్రిల్18: సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం ఎంపీ అభ్యర్థిని బోయ శాంతమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తోపుదుర్తి కుటుంబ సభ్యురాలు తోపుదుర్తి శైలజ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాప్తాడు మండలం గంగలకుంట గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిలోనూ తమ ఆడబిడ్డలా తోపుదుర్తి శైలజా రెడ్డిని అక్కున చేర్చుకున్నారు. ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చరిత్రలో ఎప్పుడు లేని విధంగా పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గం పూర్తి ప్రశాంతంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీ చెందిన నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు అనేక సందర్భాల్లో చెప్పారని గుర్తు చేశారు. మళ్లీ



అలాంటి పాలన రావాలంటే జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా గెలవాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహసారధులు, మండల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులుపాల్గొన్నారు..



